క్లుప్తంగా

జ్యోతిరావు పూలే జయంతిని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 11న నిర్వహించనున్న జ్యోతిరావు పూలే జయంతిని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి పిలుపునిచ్చారు. బుధవారం పూలే ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు అశోక చారి, మాజీ కౌన్సిలర్ దేవర కొండ నరసింహ చారి, మధు, కొత్త బాల రాజు, మచ్చ నరసింహ గౌడ్, శివ, శ్రీకాంత్, ఇమ్రాన్, పిట్టల బాలరాజు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి నివాళి



శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం ఛత్రపతి శివాజీ వర్ధంతిని ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కోమటి మత్స్యగిరి, బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, కోమటి జనార్దన్, చౌల్లేటి సోమేష్, కోమటి అనిల్, దంతూరి భాను, చిలకమ్రి బాబుచారి, బుంగపట్ల అర్జున్, పట్వారి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అనుబంధ సంఘాలలో ఇద్దరికి చోటు

చౌటుప్పల్ : బీజేపీ అనుబంధ సంఘాలలో మండలానికి చెందిన ఇద్దరికి చోటు లభించింది. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కట్ట కృష్ణ, ఎస్.లింగోటం గ్రామానికి చెందిన రాధారపు సత్తయ్య ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారిగా నియమితులయ్యారు. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వెంకటేష్ గౌడ్

రామన్నపేట : బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన బొడిగె వెంకటేష్‌గౌడ్‌ను నియమిస్తూ బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ మదూరి ప్రభాకర్‌రావు, జిల్లాకార్యదర్శి తాటిపాముల శివక్రిష్ణ, మండల అధ్యక్షుడు దుర్గయ్య, మణిగౌడ్, జంగిలి సత్యనారాయణ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా భగవాన్‌రెడ్డి

రాజాపేట : బీజేపీ కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడిగా మెండు భగవాన్‌రెడ్డిని నియమిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్గు శేఖర్‌రెడ్డి, బూక్యా శ్రీను నాయక్, శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా బస్వయ్య

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన పల్లెకాడి బస్వయ్యను నియమిస్తూ బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

భువనగిరి రూరల్ : గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో బుధవారం డ్రికింగ్ వాటర్ సప్లై, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు, నర్సరీ, పల్లె దవాఖానాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాత్సల్య కళాశాల వార్షికోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలోని వాత్సల్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో వార్షికోత్సవ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దరిపల్లి అనంతరాములు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ సురేష్, జిలకర సురేష్, బడ్డిగం వెంకటేశ్వర్‌రెడ్డి, అర్జున్, రాణా ప్రతాప్, కరుణాకర్, రాజు, కొంక రేఖ, నాగమల్లేశం, మొగిలిచర్ల ప్రదీప్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, రామాంజనేయులు, ప్రగతి, గోపాలకృష్ణ, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

భువనగిరి రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో సీఈఓ దంతూరి నర్సింహ గౌడ్ అన్నారు. చందుపట్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని చందుపట్ల, వీరవెల్లి, బండసోమవారం, ఎర్రంబెల్లి, గౌసనగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, ముసుగు నవీన్ కుమార్ రెడ్డి, గాదం నాగార్జున, సయ్యద్ అనీఫ్, ములుగు నర్సింహ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో దాసిరెడ్డిగూడెం, ఏదుళ్ల గూడెం, ప్రొద్దటూరు, పహిల్వాన్ పురం, టేకుల సోమారం, ఏడుమోట్ల బావి, కొచేనపెల్లి, పులిగిల్ల, సుంకిశాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అమరేందర్, ప్రవీణ్‌కుమార్, ముత్యాలు,నిమ్మారెడ్డి మల్ల రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి, రహీంఖాన్‌పేటలో బుధవారం ఎఫ్ఎస్‌సీఎస్ మోత్కూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈఓ వరలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఏఈఓ సౌమ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ నర్సింహ



వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఏఓ లావణ్య అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, అనంతారం, సుద్దాల, తుర్కలశాపురం, పెద్దపడిశాల, వస్తాకొండూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను మధ్య దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ సెంటర్ లోనే విక్రయించాలని సూచించారు. నాణ్యమైన సరుకును కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నాగయ్య, వెటర్నరీ డాక్టర్ యాకూబ్, సిబ్బంది హన్మంతు, సోమయ్య, ఏఈఓలు శ్వేత, భార్గవి, ఆకాంక్ష, రామ్‌సింగ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఏపీఎం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలంలోని ధర్మారం, డి.రేపాక ,కోటమర్తి, చౌ ల్లరామరం గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ధాన్యం దళారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. కార్యక్రమంలో సీసీలు యాదయ్య, ప్రసాద్, సంఘం సభ్యులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : రహీంఖాన్‌పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ



గుండాల : బ్రాహ్మణపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ లావణ్య



అడ్డగూడూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం వెంకటేశ్వర్లు

వైభవంగా తిరుమలనాథుడి కల్యాణ మహోత్సవం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం యాగశాల ప్రవేశం, ద్వార తోరణ పూజ, హోమం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ తిరుమల నాథ స్వామి కల్యాణాన్ని ఆలయ అర్చకలు కాండూరి లక్ష్మీనారసింహ చార్యులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ని ర్వాహకులు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ రా గుల బల్‌రామ్, ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చారనరసింహ చార్యులు,గొడుగు చంద్రమౌళి, రంగా రామాగౌడ్,బెలిది రామచంద్రయ్యగుప్త, గుల్లని మహేష్, రమేష్, రంగా శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరావు, జమాలోద్దిన్, తిప్పారం భాను ప్రకాష్, సాయి కుమార్ గౌడ్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజు అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.72వేల కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెంచిన కాస్మోటిక్ చార్జీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పరమేశ్, కార్యదర్శి సాయినాథ్, మంచాల మధు, అజయ్, నందు, ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లావుడియా రాజు

నష్టపరిహారం చెల్లించాలి

బొమ్మలరామారం : ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని హాజీపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో బుధవారం ఎండిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చిమ్ముల రవీందర్, నాయకులు నర్సిరెడ్డి, పరీదా మహేష్, భీమరి రాజు, అంజనేయులు, గుండ్ల గోపాల్, దాసరి జంగా రెడ్డి, తు మ్మల కుమార్ పలువురు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

57 ఏళ్లకు కలుసుకున్న బాల్య మిత్రులు

- 1967–68 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : ఇరువైయేళ్లు కాదు.. ముప్పయేళ్లు కాదు.. ఏకంగా 57ఏళ్ల అనంతరం ఒకేచోట క లుసుకున్నారు బాల్యమిత్రులు. పట్టణంలోని ప్ర భుత్వ పాఠశాలలో 1967–68లో హెచ్ఎస్‌సీ చదివిన విద్యార్థులు బుధవారం పట్టణ శివారులోని శ్రీ రేణుక ఎలమ్మ దేవాలయం ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి గురువులు యాదగిరి, మల్లేశం, రఘునాథ్ శర్మ, సీహెచ్ కృష్ణామాచారి,బ్రహ్మయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సింహ్మారెడ్డి,సుదాకర్, దశరథ, భిక్షపతి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సమావేశాన్ని విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : ఈనెల 5న పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న సీపీఎం భువనగిరి నియోజకవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం భువనగిరిలోని సీపీఎం పట్టణ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, గంధమల్ల మాతయ్య, ఎల్లయ్య, వల్దాసు అంజయ్య పాల్గొన్నారు.

వలిగొండ : ఈ నెల 5న భువనగిరిలో నిర్వహించనున్న సీపీఎం భువనగిరి పార్లమెంట్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాల రాజు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి పార్టీ కార్యకర్తలందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, కల్కూరి రామచందర్,కూర శ్రీనివాస్, గర్దాసు నరసింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 5న భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్న సీపీఎం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పోచంపల్లికి చెందిన సీపీఐ నాయకుడు వడ్డేపల్లి యాదగిరి సీపీఎంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మధు, జంగయ్య, కృష్ణారెడ్డి, భిక్షపతి, లా లయ్య, జగన్, బుగ్గ లక్ష్మయ్య, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, సుగుణమ్మ, నిర్మల పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : వడ్డేపల్లి యాదగిరికి కండువా కప్పుతున్న సీపీఎం నాయకులు

సంక్షిప్త సమాచారం

వాహనాల తనిఖీ

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం–చౌటుప్పల్‌కు వెళ్లే రహదారిపై గుడిమల్కాపురం గ్రామం వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో ఏఎస్ఐ శ్రీనివాస్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రిలియంట్ స్కూల్‌లో ఇఫ్తార్ విందు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. పావని కోటేశ్వరి, సిబ్బంది రజిత, యాదగిరి, సూర్య, విజయ, నాగరాణి, భవాని, నాగలక్ష్మి, మమత, మౌనిక, ఉమ, అశ్విని, మోహరాజ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురికి పీఎంజేజేబీవై పథకం క్రింద మంజూరైన చెక్కులను బుధవారం ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ హర్షవర్ధన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం: హైదారాబాద్‌లోని హయత్‌నగర్ డిపో నుంచి మండల కేంద్రానికి గతంలో ఉన్న బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు కొన్‌రెడ్డి నర్సింహ, ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్‌బాబులు బుధవారం డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. నిత్యం ఈ ప్రాంతం నుంచి హై దా రాబాద్‌కు వెళ్తుంటారని వెంటనే గతంలో ఉన్న బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించాలని కోరారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

అడ్డగూడూరు : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మధుర అన్నారు. బుధవారం మండల పరిధిలోని చౌల్లరామరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రీషన్‌పై తల్లులకు, గర్భిణులను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు నిరీక్షణ, కవిత, ఏఎన్ఎం లలిత పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

చౌటుప్పల్ : రైతాంగం హార్వెస్టర్లతో అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్‌కో ఏఈ సతీష్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. వరి కోతల కోసం వరికోత మిషను పంట పొలాల వద్దకు తీసుకెళ్తున్న క్రమంలో విద్యుత్ వైర్లను చూసుకోవాలన్నారు. లూస్ లైన్ కారణంగా మిషన్‌లు పొలం వద్ద తిరుగలేని ప రిస్థితి ఉంటే వెంటనే సమాచారం అందివ్వాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో బుధవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చల్ల జయశ్రీ, బాలాజి, ఉపేందర్‌రావు, స్పందన, లావణ్య, వివేక్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు వసతులు కల్పించాలి

మోటకొండూర్: ఉపాధిహామీ పనుల వద్ద కూలీలకు కనీస వసతులు కల్పించాలని నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని నాంచారిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని ఈ కార్యక్రమంలో మేటి ఎండీ కరీమ్, పగిళ్ల ప్రసన్నకుమార్, పర్వతాలు, శ్రీను, మల్లమ్మ, యాదమ్మ, భిక్షపతి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

భువనగిరి : పట్టణ కేంద్రంలో జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు యాద మల్లయ్య, పర్వతం కృష్ణ యాదవ్, అశోక్, నరేష్, రాసాల రణదీర్, విజయ కుమార్, శ్రీధర్, ఉమేష్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం

భువనగిరిటౌన్ : దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, యాదవ సంఘం జిల్లా యాద మల్లయ్య యాదవ్, వీరేష్ యాదవ్, పర్వతం కృష్ణ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, బద్దుల అశోక్ యాదవ్, శ్రీ రాం శరత్ యాదవ్ ,రాసాల రణధీర్ యాదవ్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి బుధవారం కురుమ సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ కురుమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరిగంటి రమేష్ గౌడ్, రాంపల్లి అరుణ్ కుమార్, పల్లెపాటి రామస్వామి, పందుగ కిరణ్, సోమన నగేష్, బొమ్మారపు బాల్‌రాజు, యాకూబ్, ఎస్‌కే అహ్మద్, ఉడుత రాజు, దేవుని బాలయ్య, దేవలూరి బాస్కర్, ఎడమ భాస్కర్, సోమన బాలయ్య పాల్గొన్నారు.

గొల్ల, కురుమ సంఘాల ఆధ్వర్యంలో..

పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద మండల గొల్ల, కురుమ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనపురి కవిత రాములు, డోకె బాలకృష్ణ, పుట్ట వీరేష్ యాదవ్, వెన్నెల, చిరంజివి, గుండె బోయిన సురేష్ యాదవ్, కంకల కృష్ణ, అతికం లక్ష్మీ నారాయణ, వెంకటేష్, మల్లేశ్, అశోక్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



యాదగిరిగుట్ట: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలేరు కురుమ సంఘం నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, వస్పరి శంకరయ్య, విష్ణుమూర్తి, జెల్లి నర్సింహులు, బందెల సుభాష్, పిక్క శ్రీనివాస్, రాములు, భిక్షపతి, సహదేవ్, రామనర్సయ్య, అబ్బసాయిలు, ఉప్పలయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, మల్లేషం పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

యాదగిరిగుట్ట: జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో బుధవారం దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ ఆలేరు నియోజకవర్గ కో ఆర్డీనేటర్ రేగు బాల్‌నర్సయ్య, మదర్‌డెయిరీ మాజీ డైరెక్టర్ కల్లెపల్లి శ్రీశైలం, గుండా భాస్కర్, మచ్చ నర్సింహగౌడ్, జోగు శంకర్, మిర్యాల బలయ్య, ఒగ్గ మహేష్, చిన్నం నవీన్, ఎడవల్లి రఘువరణ్, బాలనర్సయ్య, మాధవరం రాజయ్య పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

రామన్నపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈతాపుల క్రాంతి కుమార్, మిర్యాల మల్లేశం, మోటె మల్లేశం, జమ్మి నరేష్, బర్ల స్వామి, సిర మహేష్, తోటకూరి అంజయ్య, బండ రాజు, కొండె మల్లేష్, మోటె నరేష్, గొరిగె బాలు, కొండె వెంకటేష్, సురేష్, మోటె నర్సింహ పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వస్పరి సుధాకర్, గౌర బక్కయ్య, చీర మహిపాల్, జెన్న సిద్దులు, రేగు సిద్దులు, నాయకులు మహేందర్ గౌడ్, జశ్వంత్, లింగం, కేదారి, శ్రీశైలం, ఉపేందర్, శ్రీకాంత్, భరత్, బాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, నాయకులు మజ్జిగ మల్లయ్య, కోరె కనకయ్య, మజ్జిగ శ్రీశైలం, బీరయ్య, మజ్జిగ వెంకన్న, కోరె మల్లేశం, క్రాంతి, కోరె మహేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకల కిష్టయ్య, లింగస్వామి, చిర్ర చందు, బత్తిని సహదేవ, కాసుల వెంకన్న, జూకంటి నరసింహ, బుగ్గ బీరప్ప, ఎమ్మె మల్లేశం, రమేష్, సాయి యాదగిరి, సాయిలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్, నర్సింహ, జంగయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

నలంద డిగ్రీ కళాశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. మాక్ పోలింగ్‌ను తహసీల్దార్ హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలన్నారు. దేశ భవిష్యత్ కోసం విద్యార్థులు, యువత ఓటు వేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్ కన్వీనర్ మద్దిలేటి, కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపల్ విష్ణుకుమార్, లింగస్వామి, శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలి

మోటకొండూర్: ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొలగాని జయరాములు, కాలియ విజయ్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు, కాలియ గోపాల్, నాయక్, కృష్ణ, మల్లేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరుతూ కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు బర్ల స్వామి బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ధాన్యాన్ని తూర్పారపట్టే విషయంలో మినహాయింపు ఇవ్వాల వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాల్ల లింగయ్య, ఎన్.నర్సిరెడ్డి, జి.నాగరాజు, ఎం.వెంకటేష్, కె.రాములు, వి.చినమైశయ్య, వి.వెంకటేష్, ఎ.రామస్వామి, పరమేష్, మదన్, సాయిలు పాల్గొన్నారు.

ఫ్యాన్లు బహూకరణ

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రానికి మండలంలోని దుప్పల్లికి చెందిన బాబా ఫౌండేషన్ అధినేత జావేద్ సౌజన్యంతో బుధవారం ఫ్యాన్లు, విద్యుత్ సామగ్రి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న ర్సింహ, రమేష్, రవి, అంజయ్య, సుజాత పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని ప్రచారం

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీగా బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలుపించాలని కోరుతూ బీజేపీ నాయకులు బుధవారం మండలంలోని మోదుభావిగూడెం, టి. రేపాకలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపెల్లి ఉదయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు మజ్జిగ నరేష్, నాయకులు బండి ఉప్పలయ్య, పిక్క పరుశరాములు, చింతల నవీన్, కట్టెకోల నరేష్, ఎడ్ల అనిత, దేవినేని శైలజ, బబ్బూరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ముక్కెర్ల కుమార్, మమతల కుమారుడు ఉమేష్ ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందాడు. మృతిడి కుటుంబానికి దత్తప్పగూడెం ఎంప్లాయీస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రూ.10 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ క్లబ్ అధ్యక్షుడు తొంట కృష్ణ, ప్రధాన కార్యదర్శి వల్లపు భిక్షం, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తలారి స్వామి బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. స్వామి మృతదేహాన్ని మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనవెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం నాయకులు కర్రె రమేష్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి, నకిరేకంటి ఎల్లయ్య, జినుక శేఖర్, పినికేశి గోపాల్‌రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, కసుతాల నర్సిరెడ్డి, పాశం సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.